www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 16 ఏప్రిల్ 2023



అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని పలివెల, మద్దులమెరక, శీలం వారి గూడెం ఏనుగుమహల్ అంగన్‌వాడీ కేంద్రాల నందు జిల్లా పరిషత్ నుంచి మంజూరైన సుమారు రూ6 లక్షల అంగన్‌వాడీల ఆధునికీకరణ పనులకు జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, గూడపాటి ప్రవీణ్ కుమార్, ఎంపిపి మార్గాని గంగాధర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దంగేటి నాగమణి సుబ్రమణ్యం, ఎంపిడిఒ ఐ.మహేశ్వర రావు, సిడిపిఒ పి.శారద సర్పంచులు బూసి జయలక్ష్మి భాస్కర్ రావు, సాధే లక్ష్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలోపాల్గొన్న ప్రజాప్రతినిధులు

ధాన్యం కొనుగోలు వేగవంతానికి చర్యలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-రాజోలు

ధాన్యం కొనుగోలు వేగంతంచేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాజోలు మండలంలో చింతలపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అమలుతో పాటు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు, స్కూల్లో నాడు-నేడు కార్యక్రమాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఫ్యామిలీ ఫిజీషన్ కాన్సెప్ట్, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు, వరిచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లో రైతులు నిర్మాణం మధ్యలో ఉన్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సమయాన్ని పాటించాలని ప్రజాసమస్యలు పరిష్కా రంలో ముందుండాలని ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలు ప్రజల వద్దకు సక్రమంగా చేరుతుందా లేదీ పరిశీలన చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది పై ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని అన్నారు. అనంతరం రైతులు ధాన్యం కొనుగోలు పై ఆంక్షలు తొలగించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అమలాపురం ఆర్‌డిఒ, తహశీల్దార్ బి.మురళి ముక్తేశ్వరరావు, ఎంపిడిఒ ఎన్.బాలాజీ, చింతలపల్లి సర్పంచ్ మట్టా ప్రసన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణ పరిధిలోని పెట్రోల్ బంక్, గ్యాస్ గోడౌన్ ల వద్ద అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు శనివారం పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలపై పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్ తదితర పరిశ్రమలలో పనిచేసే సిబ్బంది, కార్మికులకు అవగాహన కల్పించమని మండ పేటఅగ్నిమాపక అధికారి జె.హనుమంతరావు తెలిపారు. **రామచంద్రపురం** వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై అగ్ని మాపక అధికారి ఎస్. నాగేశ్వరరావు అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణం లోని పలు ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ ల ప్రమాదాలపై అవగాహన కలిగించారు.గ్యాస్ తో పాటు,విద్యుత్ ఫైర్ అయిన సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మండపేటలో కరపత్రాలు పంపిణీచేస్తున్న దృశ్యం



రామచంద్రపురంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పల్లె వెలుగును ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ప్రజలకు రవాణా సదుపాయాన్ని తక్కువ ఖర్చుతో కల్పించే బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం నియోజకవర్గ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు.శనివారం తిల్లకుప్ప గ్రామ పంచాయతీ పరిధి నుంచి సర్పంచ్ కడియం తమ్మయ్య, వై సి పి మండల కన్వీనర్ పిన్నమ రాజు వెంకట పతి రాజు ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు సమక్షంలో తిల్లకుప్ప నుంచి అమలాపురం బస్సు సర్వీసును ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. రద్దీనీ బట్టి సర్వీస్ ట్రిప్పులను పెంచుతామని ఆర్‌టిసి డిఎం చల్లా సత్యనారాయణమూర్తి అన్నారు. వీరి వెంట మాజీ సర్పంచ్ రేవు సత్యనారాయణ, సొసైటీ ప్రెసిడెంట్ ఉండ్రు వెంకటేశ్వరరావు, యిందుకూరి రంగరాజు, మోకా రవి,కోరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించడమే లక్ష్యం

కాట్రేనికోన శివారు ప్రాంతాలకు శాశ్వతంగా తాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పూర్తి చేశామని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. జల జీవన్ మిషన్లో భాగంగా జిల్లెల్ల వారి పేట రామస్వామి తోట శివారు చెంచుల గురువు గ్రామాల్లో ఒక్కొక్కటి రూ.25 లక్షలతో, అలాగే రేవు వారి పేట గ్రామంలో పంచాయతీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌లను ఎంఎల్ఎ ప్రారంభించారు తామరచెరువు గడ్డం వారి పేట గ్రామాలలో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.



తిల్లకుప్పలో బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న దృశ్యం

అంబేద్కర్ విగ్రహాల తొలగింపుపై ఆగ్రహం

కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత ప్రజా సంఘాల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో పలు ప్రాంతాలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాల తొలగించడంపై దళిత ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమలాపురం రూరల్ కామనగరువు సిద్ధార్థ నగర్ లో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని పోలీస్ రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తొలగించడం అన్యాయమని దళిత ప్రజా సంఘాల నాయకుల అన్నారు. అంబేద్కర్ విగ్రహాల తొలగించడానికి నిరసిస్తూ శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో మండుటెండలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలకు అనుమతి లేదని దౌర్జన్యంగా తొలగించడం అన్యాయమని అన్నారు అంబేద్కర్ విగ్రహానికి అభ్యంతరాలు ఏంటని అధికారులను ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటుకోసే వర్గాన్ని విగ్రహం ఏర్పాటు చేసిన వారిని ఒక వేదికపై తీసుకువచ్చి మాట్లాడాల్సిన అధికారులు ఏ ప్రయత్నాలు చేయకుండా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచి జెసిబి మిషన్ తో అర్ధరాత్రి దౌర్జన్యంగా తొలగించడం దారుణమని అన్నారు విగ్రహాన్ని తొలగించిన అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కామనగరువు పంచాయతీ సెక్రటరీ, వీఆర్ఓ లపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని పున: ప్రతిష్ట చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలో తొలగించిన విగ్రహాలన్నింటిని పున: ప్రతిష్ట చేయాలని లేని పక్షంలో దళిత ఐక్యవేదిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఒ సత్తిబాబుకి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. తదనంతరం జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్ కు వినతిపత్రం అందించి తాలూకా ఎస్ఐ పై కేసు నమోదు చేయాలని రూరల్ సిఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు జంగా బాబురావు, రేవు తిరుపతి రావు, బొంతు రమణ, మెండు రమేష్ బాబు, ములపర్తి శ్రీను, మెండు దుర్గాప్రసాద్, విప్పర్తి రమణ, బొంతు రవి, మెండి డేవిడ్ అంబేద్కర్, నూతనపాటి వివేక్, మెండు సురేష్ బాబు, శెట్టి బత్తుల అను, బుడితి రాజు తదితరుల నాయకులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దళిత ప్రజా సంఘాలు

బార్ అసోసియేషన్‌కు అభినందన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామ చం ద్రపురం బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి దేవి శనివారం అభినంది ంచారు. సివిల్ కోర్టు లో న్యాయమూర్తి ని కలిసి నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీ మోహన్, వాడ్రేవు సాయి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చిన్నం వీరెడ్డి కోశాధికారి చక్రవర్తి మహిళా, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధులను తదితరులను అభినందించారు. అనంతరం మే 13 జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని న్యాయమూర్తి మాధవి దేవి న్యాయవాదులను కోరారు. కార్య క్రమం లో ఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, దొమ్మలపాటి సత్య నారాయణ,బులుసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యవర్గానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపిడిఒ జాన్ లింకన్

మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

సచివాలయ వ్యవస్థలో ప్రతి ఉద్యోగి మెరుగైన సేవలు అందించాలని ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఆదేశించారు. గుమ్మిలేరు సచివాలయంలో కార్యదర్శి డి.సుబ్బారావు సమక్షంలో శనివారం గడప..గడపకూ రెండవ విడత కార్యక్రమంపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ 17న గ్రామంలో ఎంఎల్ఎచిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు అధ్యక్షతన గడపగడపకు కార్యక్రమం రెండవ విడతగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ అమ్మాజీ, సచివాలయ సెక్రటరీ పద్మావతి, డిజిటల్ అసిస్టెంట్ వందన, తదితరులు పాల్గొన్నారు.

వెలగతోడులో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి-మండపేట

వెలగతోడు గ్రామంలో రైతు దాసరి అనిల్ పొలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఎంటియు 3626 వరిపంటకోత ప్రయోగం శనివారం చేపట్టారు. 5 చదరపు మీటర్ల కొలతలతో ఈ పంటకోత ప్రయోగం నిర్వహించగా 22.500 కేజీలు వచ్చింద న్నారు. సుమారుగా 40 బస్తాల దిగుబడి వచ్చినట్లు ఎఎస్ఒ గాయత్రి దేవి తెలిపారు.

భూసార పరిరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల భూసార పరిరక్షణ తదితర అంశాలపై వ్యవసాయ సహాయకులకు శనివారంశిక్షణ ఇచ్చారు.

రామచంద్రపురం భూసారాన్ని పరిరక్షించడంపై మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులకు మండల కార్యాలయంలో శనివారం శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి బలుసు రవి ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరపైనా ఉందని అందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భూముల అనవసరానికి మించిన దుక్కి పల్ల నష్టం ఏర్పడుతుందన్నారు అదేవిధంగా పెరుగుతున్న జనాభాకు అధిక మొత్తంలో పంటలు పండించాల్సి ఉందని దీనికి భూసారాన్ని పెంపొందించడం మన ముందున్న అవసరమని ఆయన వివరించారు. అదేవిధంగా భూమిలో నీటి శాతం నిలవంచేందుకు పచ్చిరొట్ట విత్తనాలను పెంచాలని ఆయన సూచించారు దీంతో పాటుగా భూసార పరీక్షకు ప్రతి గ్రామంలోనూ మూడు శాంపిలను తీసుకుని వాటిని సామర్లకోటలో గల పరీక్ష కేంద్రాల్లో పరీక్షించి భూసార వివరాలు భూసారాన్ని పెంపొందించుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎరువులు వాడకం లాంటివి రైతులకు వివరిస్తారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇళ్ళ సూర్య నారాయణ. రైతులు విఎఎలు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు రైతు భరోసా కేంద్రం వద్ద మండల స్థాయి భూసార పరిరక్షణ, మట్టి నమూనాలు సేకరణ పై గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహయకులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పొలాలలో మట్టి నమూనాలు ఎలా సేకరించాలో శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మట్టి నమూనాలు సేకరించడం వలన భూమిలో ఉండే పోషక విలువల గురించి తెలుసుకుని దాని ద్వారా ఏ పోషకాలు లోపించియో తెలుసుకుని వాటిని రైతులు ఎరువుల యాజమాన్యం ద్వారా సవరించుకోవచ్చని తెలియజేశారు. అలాగే సూక్ష్మ లోపాలు కూడా సవరించుకుని అధిక దిగుబడులు పొందే విధంగా మట్టి నమూనా సేకరణ ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి.ప్రేమ్ కుమార్, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల స్థాయి భూపరిరక్షణ, మట్టి నమూనా సేకరణ పై క్షేత్ర స్థాయిలో గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులకు, ఉద్యాన వన సహాయకులకు శిక్షణ జిల్లా వనరులు కేంద్రం డిడిఎ జ్యోతిర్మయి , జిల్లా వనరుల కేంద్రం ఎఒ మనోహర్, కాట్రేనికోన ఎఒ ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. కాట్రేనికోన మండల వ్యవసాయాధికారి తదితరులు పాల్గొన్నారు.



చిందాడగరువులో మట్టి నమూనా సేకరణ పరిశీలిస్తున్న ఎఒ

19న చలో తిరుపతి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పట్టణ వికలాంగుల భవనంలో ఈనెల 19న తిరుపతిలో జరుగనున్న రాష్ట్ర సభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సోషలిస్టు పార్టీ నాయకులు దూళి జయరాజు, గాలింకి నాగేశ్వరరావులు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.6వేలు పెంచాలని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్న తదితర డిమాండ్ల సాధన కోసం ఏర్పాటు చేసిన ఈ సభను రాష్ట్ర నలుమూలల నుంచి వికలాంగులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో వికలాంగ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు షేక్ నబి, మేడిశెట్టి రాంబాబు, తాతపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాకినాడ ఎస్‌పి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను రామ చంద్రపురం లోని ఆయన స్వగృహంలో కాకినాడ ఎస్‌పిగా బాధ్యతలు తీసుకున్న ఎస్.సతీష్ కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

వచ్చే నెల 7న ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-రాజోలు

రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో మే 7న జరగనున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల ఆర్యవైశ్య ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా అధ్యక్షుడు కంచర్ల బాబి పిలుపునిచ్చారు. శనివారం తాటిపాకలో తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బాబి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ ఈ సదస్సులో చర్చిస్తామని అన్నారు.

రెడ్డిపల్లిలో గ్రామ సభ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ అధికారులు, వాలంటీర్లు అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ప్రజలు పలు సమస్యలు సర్పంచ్ దష్టికి తీసుకువచ్చారు. ఈ గ్రామ సభ లో సర్పంచ్ పలు నూతన రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ కార్యదర్శి కట్టా సత్తిబాబు, సచివాలయ ఉద్యోగులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో పెరిగిన దౌర్జన్యాలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి పాలనలో దౌర్జన్యాలు రోజురోజుకీ పెరుగుపోతున్నాయని మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో శనివారం విలసవిల్లిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వము చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాల పైన పెరిగిన ధరల పైన ప్రజలకు కరపత్రాలు అందజేసి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు పోలమూరి ధర్మపాల్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గొలకోటి చిన్న, తెలుగు రైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-మండపేట

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక విజయలక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయం వద్ద వైయస ఆర్ యంత్ర సేవ పథకంలో భాగంగా అర్తమూరు గ్రామానికి చెందిన సిహెచ్‌సి గ్రూపునకు 4 ట్రాక్టర్లను, పవర్ టిల్లర్లను ఎంఎల్‌సి తోట అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సరళి స్థానిక డిమాండ్‌కు అనుగుణంగా కావలసిన యంత్ర పరికరాలను ఎంపిక చేసుకోవడంలో రైతులదే తుది నిర్ణయమన్నారు. గ్రామంలోని ఆర్‌బికెల వద్ద సాగు యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉంచి రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో అర్తమూరు గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, గొలుగూరి భాస్కర రెడ్డి మండల వ్యవసాయ అధికారి కె.యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ట్రాక్టర్లు అందిస్తున్న ఎంఎల్‌సి తోట

చలివేంద్రం ఏర్పాటు

మండపేట పట్టణంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దష్టిలో ఉంచుకొనిబాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

మ౦గా ల స్థా న౦ గ్రామ మాజీ సర్పంచ్ సలాది వెంకట్రావు (వెంకన్న) ఇటీవల మృతిచెందారు. శనివారం వైసిపి పార్టీ శ్రేణులతో కలసి ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి వెంకన్న నివాసానికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వెంకన్న కుమారుడు జయప్రకాష్ నారాయణ, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, నేతలు ఉన్నారు.



వెంకన్న చిత్రపటం వద్ద ఎంఎల్ఎ చిర్ల నివాళి

కుమారుని జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గత ఏడాది ఏప్రిల్ 15న గోదావరి లో ఈతకు దిగి చనిపోయిన తన కుమారుని జ్ఞాపకార్థం అతని తండ్రి శనివారం విగ్రహం ఏర్పాటుచేశారు. గొల్లవిల్లికి చెందిన తోకల ఏసుదాసు, రాజేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వారి కుమారుడు వినయ్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత ఏడాది ఏప్రిల్ 15న వినయ్ తన అమ్మమ్మ ఇంటికి అయినవిల్లి మండలం పెదలంక వెళ్లాడు. వినయ్ గోదావరిలో ఈతకు వెళ్లి మృతి చెందాడు. కుమారుడిపై ఉన్న మమకారంతో ఏసుదాసు దంపతులు వినయ్ చనిపోయి ఏడాది అయిన సందర్భంగా అతని విగ్రహాన్ని తమ ఇంటి ఆవరణలో నెలకొల్పారు. శనివారం వినయ్ విగ్రహాన్ని ఎఆర్‌డి ఎస్‌పి పి.విజయ సారథి ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ ఎఆర్,ఆర్ఐలు ఎం. నరసింహమూర్తి, రమేష్ కుమార తదితరులు పాల్గొన్నారు.



వినయ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రముఖులు

వెంకటరమణపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

రోళ్లపాలెంకు చెందిన రాయుడు వెంకటరమణపై దాడికి పాల్పడిన వైసిపి కౌన్సిలర్లను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన మహిళ శక్తి కన్వీనర్ కొంకి రాజామణి అన్నారు. దాడిలో గాయపడిన వెంకటరమణను శనివారం అమలాపురం ఏరియాస్పత్రిలో రాజామణి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటరమణ 2007 లో అదే గ్రామానికి చెందిన కారెం దుర్గమ్మ అనే దళిత మహిళను కులాంతర వివాహం చేసుకున్నాడు. కులాంతర వివాహం చేసుకున్నందుకు కొంతకాలం వెలికి గురయ్యాడు. ఇటీవల కొంతకాలంగా రోళ్ళపాలెంలో టైలరింగ్ చేసుకుంటు న్నాడు. వెంకటరమణకు మైత్రి డవలప్ ర్స్‌కు మధ్య స్థల వివాదం కోర్టులో ఉంది. వెంకటరమణకు 32/2023 లో ఇటీవల కోర్టు ఇజంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. మైత్రి రియల్ ఎస్టేట్ కి చెందిన వ్యక్తులు గత నెల24న సదరు భూమిని సర్వే చేయడానికి ప్రయత్నించగా వెంకటరమణ కోర్టులో ఉందని సర్వే ఆపాలని అడ్డుకున్నాడు. దాంతో వెంకటరమణపై కక్ష పెంచుకుని అతనిపై ఈనెల 12న 17న వార్డు కౌన్సిలర్, గొవ్వాల రాజేష్ 21 వార్డు కౌన్సిలర్ దొమ్మేటి రాము, గుబ్బల వెంకట గణేష్‌లు దాడికిపాల్పడ్డారు. వెంటనే వెంకటరమణపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి అతనికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నాను.

'తాతపూడి ఇసుక ర్యాంపులో అక్రమాలు'

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం


తాతపూడి ఇసుక ర్యాంపులో వైసిపి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, అధికారులు అండదండలతో జెపి వెంచర్ పేరుతో అక్రమాల జరుగుతున్నాయని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ళ లీలా కృష్ణ ఆరోపించారు. శనివారం తాతపూడి ఇసుక ర్యాంపును వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గోదావరిని పరిరక్షించాలన్న ఉద్దేశంతో అక్రమ ఇసుక త్రవ్వకాలపై హైకోర్టును ఆశ్రయించామని లీలా కృష్ణ తెలిపారు. ర్యాంపులో బాట తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలిస్తూ ఈ నెల 13న హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని లీలాకృష్ణ తెలిపారు. ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ ఇసుక ర్యాంపులు అక్రమాలు నిగ్గు తేల్చేందుకు ర్యాంపునకు వచ్చామన్నారు. రెండు గంటల వరకు మండల అధికారులు అందు బాటులోకి రాకపోవడంతో డిఎస్‌పిని ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. ఆయన ఆదేశాలపై ర్యాంపుకు వచ్చిన తహశీల్దార్ కె.సూర్యారావు, ఎస్ఐ బి.చంటి లు చేరుకోగా, తమ ప్రశ్నలకు తహశీల్దార్ పొంతన లేని సమాధానాలు చెప్పారని ఎంఎల్ఎ అన్నారు. తాము ర్యాంపు దగ్గరకు వచ్చేటప్పటికి నాలుగు జెసిబి మిషన్లు ర్యాంపులో ఉన్నాయని దీనిపై ప్రశ్నించగా బాటనిర్మాణానికి తెచ్చామని ర్యాంపు నిర్వాహకులు చెబుతున్నారన్నారు. తహశీల్దార్ సూర్యారావు మాట్లాడుతూ మట్టిని తొలగించేందుకు గోదావరి మధ్యలో బాట వేశారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనికి కారణమైన వెహికల్స్ నెంబర్లు నోట్ చేసుకుని వాటిపైచర్యలుతీసుకుంటా మన్నారు. దీనిపై ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు.

ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్షలకు పాల్పడుతున్న కేంద్రం

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్షలకి పాల్పడుతోందని రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్ లు అన్నారు.శనివారం అమలాపురం పట్టణములోనీ ప్రెస్ క్లబ్ లో అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. జంగా గౌతమ్, కామన ప్రభాకర్ లు మాట్లాడారు. రాజకీయ కక్షలో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీ అనర్హత వేటు వేశారని అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జ్ ల స్థానంలో సమన్వయ కమిటీలు వేస్తామన్నారు. ఈ కమిటీలో ఏడుగురు సభ్యులు ఉంటారన్నారు. కమిటీకి కన్వీనర్ ఉంటారని నియోజకవర్గానికి ఇన్ చార్జు ఉండరని గౌతమ్ అన్నారు. పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి,ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మళ్లీ పాత పాటే పాడిన..
మోడీ ప్రభుత్వం..!!

నేరాలు ఘోరాలు

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న పూర్వ విద్యార్ధిని ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ అశోక్ తెలిపారు. కోనసీమ జిల్లా కొత్తపేట శ్రీ ఆత్మీ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి దేగల సంజీవ్ తన యాక్టివా మోటార్ సైకిల్ పై అంబంసాగి నుండి జాతీయ రహదారి మీదుగా గంజాయిని కొత్తపేట తరలిస్తుండగా ప్రత్తిపాడు వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. తాను ఈ గంజాయిని తన కళాశాల డిగ్రీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపాడన్నారు. పట్టుబడ్డ గంజాయి మూడు కిలోల వరకు ఉంటుందని దీని విలువ రూ.15 వేలు ఉంటుందని, వివిధచోట్ల విద్యార్ధులకు విక్రయించడం వల్ల భారీ మొత్తంలో డబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మోటార్ సైకిల్ ను సీజ్ చేసి నిందితుడిని కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

యువకుల మృతదేహాలు స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కుళ్ళ వద్ద గోదావరి లో స్నానానికి దిగి గల్లంతయిన ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. మునిగిన ప్రాంతం సమీపంలో 100 మీటర్ల పరిధిలో మృతదేహాలు లభ్యం అయ్యాయని ఎస్ఐ చిరంజీవి చెప్పారు. గోదావరిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు శుక్రవారం గల్లంతైన విషయం విధితమే. ఈ సంఘటన కూళ్ల గ్రామం వద్ద చోటు చేసుకుంది. మృతులు కొప్పిసెట్టి సాయిరాం, పితాని రాజేంద్ర,మట్టపర్తి ఆనంద్ లు గా గుర్తించారు. మృత దేహాలను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. సి.ఐ.దుర్గారావు పర్యవేక్షణ లో దర్యాప్తు చేస్తున్నారు.

బైకు నుంచి పడి యువకుని మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ కోటిపల్లి రోడ్ లో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ క్రోస్ పాలెం గ్రామానికి చెందిన పెనుమళ్ల సాయికుమార్ రెడ్డి తన పల్సర్ బైక్ పై కోటిపల్లి వైపు వెళుతూ ద్రాక్షారామ వెంకటయ్యపాలెం మధ్యలో ఒక వ్యక్తి అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేశాడు. దీంతో బైక్ నుండి కింద పడిపోగా తలభాగంలో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు ఇతనితోపాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్ దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి మహిళ మరణం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం కామనగరువు సమీపంలో శనివారం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో పడి మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం మెట్ల కాలనీకి చెందిన సుంకర నాగమణి కి వివాహమైన ఇద్దరు కుమారులు; ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె పుట్టిన తర్వాత తన భర్త చనిపోయాడు. అప్పటినుండి ఆమె మతిస్థిమితం లేదు. అమలాపురం సలాం మానసిక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆమె కామనగరువు ఐదెగేషన్ కాలువలో పడి చనిపోయినట్లు ఆమె బంధువులు ఇచ్చిన ఫిర్యాదు రిపోర్ట్ పై ఎస్ ఐ ఆర్.గోపాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తేనెటీగల దాడిలో గీత కార్మికునికి గాయాలు

ప్రజాశక్తి - కాజులూరు

కల్లు తీసేందుకు తాడి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు పిల్లి గోవిందుపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు, సర్పంచ్ గంజా దేవి సూరిబాబు తెలిపారు. శనివారం తాడి చెట్టు ఎక్కుతుండగా తేనెటీగలు దాడి చేయడంతో కిందకు దిగి పక్కనే ఉన్న పంటకాల్వ లోకి దూకేయడంతో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు. సర్పంచ్, స్థానికులు దుగుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సోషల్ పరీక్షకు 15 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని 9 పరీక్ష కేంద్రాల్లో 10వ తరగతి సోషల్ పరీక్షకు శనివారం 15 మంది విద్యార్థులు హాజరుకాలేదని ఎంఇఒ శివరామకృష్ణయ్య తెలిపారు. మొత్తం 1620 మంది విద్యార్థులకు గాను 1605 మంది హాజరైనారని, 15 మంది హాజరుకాలేదని వివరించారు. మండలంలోని ఉండూరు జడ్పి హైస్కూల్లో పరీక్ష కేంద్రంను స్క్వాడ్ ఆఫీసరు కుర్మారావు తనిఖీలు చేసి పరిశీలించారు. సామర్లకోట జెడ్పి బాలికోన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంను తాను పరిశీలించినట్లు ఎంఇఒ శివరామకృష్ణయ్య తెలిపారు. ఈ నెల 17,18 తేదీల్లో వోకేషనల్ సబ్జెక్టులకు పరీక్షలు ఉంటాయన్నారు. సోషల్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.

వెదురుమూడిలో పూలే విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడిలో ఏర్పాటు చేసిన జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారంటూ తొలగించడానికి వచ్చారని శుక్రవారం రాత్రి యధాస్థానంలో నెలకొల్పారు. ఎంఎల్ఏలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణ, స్థానిక పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ శెట్టిబలిజలతో శుక్రవారం రాత్రి జరిగిన చర్చలు విఫలం కావడంతో పూలే విగ్రహావిష్కరణ జరిగింది. కాగా 54 మంది పైపెట్టిన కేసులు ఎత్తి వేయించడంలో కృషి చేస్తానని ఎంఎల్సీ తోట త్రిమూర్తులు హామీ ఇచ్చారు. శనివారం తాత పూడిలో ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ఎట్టకేలకు విగ్రహం ఏర్పాటు చేయడం బీసీల విజయమంటూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

యానాం వార్తలు



సేవలందించిన సమతా సైనిక్ దళ్ సభ్యులు

అంబేద్కర్ జన్మస్థలంలో సమతా సైనిక్ దళ్ సేవలు

ప్రజాశక్తి - యానాం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లా మౌ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో కవాతు నిర్వహించి, సందర్శకులకు రెండు రోజుల పాటు సేవలు అందించినట్లు ఎపి, యానాం సమతా సైనిక్ దళ్ ఛీఫ్ కమాండర్ బత్తుల జాగత్ కుమార్ తెలిపారు. ఎవిఆర్, ముద్రే మీరాసాహెబ్, కొల్లా బత్తుల ప్రసాద్, పెయ్యల దుర్గా ప్రసాద్, గెడ్డం శ్రీను, బొంతు రాజేంద్ర, అల్లంపల్లి సత్యనారాయణ, వరసాల దుర్గా ప్రసాద్, పిల్లి ప్రసాద్, బూసి ప్రవీణ్, చొక్కా నాగరాజు పాల్గొన్నారన్నారు.



జగన్నాథరావు విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

జగన్నాథరావుకు నివాళి

ఫ్రెంచ్ కాలంలో మేయర్ గా పనిచేసిన స్వాతంత్ర సమరయోధుడు యర్రా జగన్నాథ రావు వర్ధంతి సందర్భంగా శనివారం యానాంలో సమాచార శాఖ అధ్వర్యంలో స్థానిక ఫెర్రీ రోడ్డులోగల ఆయన విగ్రహానికి ఆర్ఎఒ ఆర్ మునిస్వామి, ఎస్పి రఘునాయిగన్‌లు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఖండవల్లి రామకష్ణ, మద్దింశెట్టి జియన్న, కెఎల్ వి ప్రసాద్, చెక్కల అరుణ్ కుమార్, సీతారామరాజు పాల్గొన్నారు.

ధవళేశ్వరం-యానాం పంపింగ్ స్కీమ్‌కు మరమ్మతులు

ధవళేశ్వరం గోదావరి నుంచి యానాం వరకు సుమారు 64 కిలోమీటర్లమేర సుమారు రూ.54కోట్ల స్కీమ్ తో పాటు తాగునీటి పైపులైను గతంలో నిర్మాణం చేశారని అయితే నీరు వ్యయంతో పంపింగ్ మాత్రం రాకపోవడంతో పంపింగ్ స్కీమ్ వద్ద మరమ్మతు పనులు చేపట్టడానికి పూడికను తొలగించడానికి పుదుచ్చేరి చీఫ్ ఇంజినీరుతో మాట్లాడినట్లు ఎంఎల్ఎ అశోక్ తెలిపారు. దీంతో ధవళేశ్వరం వద్ద పనులు చేయడానికి కార్మికులను ఏర్పాటు చేసుకోవడానికి నిర్ణయించినట్లు తెలిపారు. పంపింగ్ స్కీమ్ ప్రారంభమైతే మూడు క్యూసెక్కుల చొప్పున నీటిని తరలించడానికి మార్గం సులభమవుతుందన్నారు.



ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ అశోక్

ముస్లిములకు ఎంఎల్ఎ అశోక్ ఇఫ్తార్ విందు

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం జామియా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. ముస్లింలు ఆర్థికంగా అభివద్ధి చెందడానికి యువతకు ప్రభుత్వ పథకాలను అమలుచేస్తామన్నారు. కార్యక్రమంలో ఇమామ్ ఎమ్ ఎల్తాన్, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ తాజుద్దీన్ భాషా, కరీమ్, జిలానీ, రిజ్వాన్, సుభహానీ, మొహమ్మద్ ఫిరోజ్ బిస్మిల్లా యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందించిన ఎంఎల్ఎ అశోక్

క్రికెట్ విజేతలకు బహుమతులు

దరియాలతిప్పలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.ఈ మేరకు యానాం ఐ ఆర్ బి టీం, ఫరం పేట టీమ్లు ఫైనల్ కు చేరుకుని పోటీ పడగా ఫరంపేట టీమ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు కన్నీడి నాగార్జున, క్స్, రేవు వరుణ్, గెడ్డం రాజబాబు ,కొప్పిరెడ్డి రాజు, కన్నీడి నవీన్, జగడం ధర్మారావులు నిర్వాహకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కాకి నాగేశ్వరరావు, ములపర్తి అప్పారావు, కొల్లు నూకాంభరం పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

యానాం పట్టణ పరిధిలోని స్థానిక కురసంపేటలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి శనివారం రూ.5 లక్షల విలువచేసే 100 కె వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. దీనిపై ఎంఎల్ఎ అశోక్, విద్యుత్ శాఖ జెఇ మూర్తి,ఎఇ లంక కష్ణారావు, సిబ్బందికి గ్రామ ప్రజలు కతజ్ఞతలు తెలియజేశారు.

సెగలు.. పొగలు..

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు ఎండలు సెగలు పుట్టిస్తుంటే మరో వైపు రాజకీయ పరిణామాలు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం, సిపిఐలు ఐక్యంగా సమరశంఖారావం పూరించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆ పార్టీ శ్రేణులు ప్రారంభించిన 'ప్రచారభేరి'కి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాత్రలో బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మోదీ సర్కారు తీసుకొస్తున్న మత విద్వేషాలు, దేశ సంపదను కార్పొరేట్‌లకు కట్టబెట్టేందుకు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు వివరిస్తున్నారు. విశాఖ ఉక్కు పోరాటం ప్రారంభించి 700 రోజులు పూర్తయిన విషయం విధితమే. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ పెద్దలు పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి చట్టసభల్లో ప్రశ్నించిన దాఖలాలు లేవు. అంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో కీలకమైన పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా వంటి అంశాలపై కేంద్రాన్ని నిలదీయడంలోనూ ఆ రెండు పార్టీలు పూర్తిగా విఫలమయాయయి. బిజెపితో అంటకాగుతున్న జనసేనదీ అదేతీరు. ఈ పరిస్థితుల్లో వామపక్ష పార్టీలు పాదయాత్రను చేపట్టి ప్రజలను ఐక్యం చేసి హక్కులు సాధనకు పోరాటాల దిశగా కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా ఈ నెల 28న రాజమహేంద్రవరంలో నిర్వహించబోయే బహిరంగ సభకు కార్యచరణ రూపొందించాయి. ప్రజల భాగస్వామ్యాన్ని కూడగట్టి కేంద్రానికి హెచ్చరిక చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

టిడిపి మహానాడుకు కసరత్తు

తూర్పుగోదావరి జిల్లా నుంచే టిడిపి ఎన్నికల శంఖారావం పూరించేందుకుద సిద్ధమవుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలతో పాటు మహానాడును సైతం రాజమహేంద్రవరంలో నిర్వహించేందుకు ఆ పార్టీ అధినాయకత్వం సమాయత్తమవుతోంది. దీంతో ఆ పార్టీ సీనియర్ నేత, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాహానాడు స్థలాన్ని పరిశీలించే ప్రక్రియ ప్రారంభించారు. ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా సుమారు 10 లక్షల మందితో సభ నిర్వహిస్తామని అంటున్నారు. ఎన్‌టిఆర్ పేరుతో కేంద్రం నాణేన్ని విడుదల చేయటంతో ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తారని సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలకు సొంత ప్రయోజనాల కోసం బిజెపిని ప్రశ్నించటంలేదనే భారాసా చేసిన విమర్శలకు మరింత బలాన్ని చేకూర్చుతోంది. మొత్తం మీద ఈ మహానాడుతో గత వైభవం సాధ్యమా..? అనే సందేహమూ వెంటాడుతోంది. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీ గ్రూపులుగా చీలిపోయిన విషయం విధితమే. ఇటీవల 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమానికి హాజరైన అధినేత చంద్రబాబు సైతం సభాముఖంగానే క్రమశిక్షణే గీటురాయి అని తేల్చి చెప్పారు. మొత్తం మీద ఈ సభ ఆపార్టీకి ఎంత మేరకు కలిసి వస్తుందో వేచి చూడాల్సి ఉంది.

భానుని భగభగలు

జిల్లాలో భానుడు భగ భగలు రోజురోజుకూ అధికమవుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏప్రిల్ నెలలోనే ఇలా ఉంటే మేలో ఎండలు మరింత తీవ్రతరం కానున్నాయి. ఈ వారంలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. రాజమహేంద్రవరంలో అత్యధికంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైన విషయం విధితమే. దీంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సందేహిస్తున్నారు. సాయం త్రం 4 గంటల వరకూ ప్రధాన కూడళ్లు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

ఐపిఎల్ బెట్టింగ్ జోరు...

పోలీసుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ జూదరులకు అడ్డుకట్ట పడటం లేదు. ఐపిఎల్ మ్యాచ్‌లు క్రీడా అభిమానులకు వినోదం పంచుతున్నాయి. ఆ వినోదాన్ని కొందరు ఖద్దరు బాబులు సొమ్ములు చేసుకునే పనిలో పడ్డారు. నూతన సాంకేతికను ఉపయోగించి యువతకు ఎర వేస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు నిర్వహిస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. ఎక్కువగా యువత బెట్టింగ్ మోజులో పడి జీవితాలను నాసనం చేసుకుంటున్నాయి. ఈజీ మనీ పేరుతో బెట్టింగుల్లో డబ్బులు పోగొట్టుకుని చివరకు అప్పుల పాలవుతున్నారు. ఐపిఎల్ నేపథ్యంలో జిల్లాలో రోజుకు రూ.2కోట్లకు పైగా బెట్టింగ్‌లో చేతులు మారుతున్నట్టు అంచనా. పోలీసు అధికారులు మరింత నిఘా పెట్టి కట్టుదిట్టమైనచర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి ముదునూరి



వరుపుల సత్యప్రభను కలిసిన వైసిపి నుంచి టిడిపిలోకిచేరిన ముదునూరి మురళీ కృష్ణరాజు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడుగా ఉంటూ వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణ రాజు శనివారం తన అనుచరులతో టిడిపిలో చేరారు. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటుమల్ల రాజ్యలక్ష్మి, ప్రతిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి అసంతప్తితో శాసనసభ్యునికి వ్యతిరేక వర్గంగా ఏర్పడి తలనొప్పిగా తయార య్యారు. ఇటు వంటి తరుణంలో మురళీకష్ణ రాజు పార్టీని విడిపోవడం నియోజక వర్గంలో పార్టీకి తీవ్ర నష్ట మని విశ్లేషకులు భావిస్తు న్నారు. తెలుగు దేశంలో చేరిన వారిలో మరో ముఖ్య నాయకుడు అన్నవరం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు, మాజీ సర్పంచ్ బుద్దరాజు గోపిరాజు, జల్లిగంపల ప్రభాకర్ ఉన్నారు. వీరు పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎంవివిఎస్ వర్మ, యనమల కృష్ణుడు సమక్షంలో రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబు నాయుడుని కలిసి పార్టీలో చేరారు. చంద్రబాబు టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తన అనుచరులతో కలిసి ప్రతిపాడు చేరుకుని నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిశారు.

పెద్దాపురం బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



పెద్దాపురం బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు సాదే నరసింహారావు, సారా రామచంద్రరావు, తాండ్రోతు నూకరాజుల పర్యవేక్షణలో శనివారం బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షునిగా వేదుల సుబ్రహ్మణ్యం (మణి), జనరల్ సెక్రటరీగా కందుల నరేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా చొక్కాకుల రవిబాబు, కోశాధికారిగా దేవునిపల్లి రవి కుమార్, సహాయ కార్యదర్శిగా మడికి రాంబాబు, గ్రంథాలయ సెక్రటరీగా రాగం కామేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా శిలపరశెట్టి విశాలాక్షి, మహిళా రిప్రజెంటేటివ్‌గా బొర్రా విజయలక్ష్మి, సీని యర్ ఎగ్జిక్యూటివ్ సభ్య లుగా అవసరాల వెంకట జనార్ధనం, దేవులపల్లి రామ చంద్రరావు, పిట్ల రమణ, సుకురు దుర్గారావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జమ్మి వెంకట కృష్ణారావు, కొండ్రు సతీష్,కాపవరపు సూర్యప్రభలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు గన్నంరాజు సత్యనారాయణ, జివిఎస్ నారాయణ, రాయుడు, కృష్ణారావు, ఏపిపి మత్స్యం జయరావు, ఎజిపి ఎం. సోమరాజు అభినందించారు.



ఎస్ఆర్ పేటలో ఇంద్రమ్మ కాలనీలో మట్టితో మూసేసిన ప్రధాన డ్రెయినేజి

అధికారుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామం మధ్యలో ఉన్న ప్రధాన డ్రెయినేజీని మట్టితో పూడ్చి వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్ పేట గ్రామ సర్పంచ్ రుత్తల రాజేశ్వరి ఎంపిడిఒ, ఇతర అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ పేట గ్రామంలో ఇంద్రమ్మ కాలనీలో ఉన్న డ్రెయినేజీ ద్వారా వెళ్లే మురుగు నీరు వెళ్లకుండా ఒక వ్యక్తి మట్టితో కప్పి వేశారన్నారు. కాలనీవాసులు డ్రెయినేజీ మూసి వేయడం వల్ల మురుగునీరు పోయే మార్గం లేక అక్కడే నిల్వ దుర్వాసన వెదజల్లడం, దోమలు , ఈగలు వ్యాప్తి చెందడంతో తమ అనారోగ్యాల ారిన పడుతున్నామని కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోక పోవడంపై అధికారుల తీరుపై సర్పంచ్ రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆదిత్య పాలిటెక్నిక్ ఆన్‌లైన్‌లో పాలీసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం, రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ నిర్వహించే పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆన్‌లైన్ మాధ్యమంలో ఉచిత శిక్షణా తరగతులు ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం అవుతు న్నట్లు ఆదిత్య కళాశాలల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. వేయి మందికి పైగా విద్యార్థులు ఈ క్లాసులకు హాజరు కావడానికి ఇప్పటికే రిజిస్టర్ అయ్యారని, ఇంకా ఆసక్తి కల విద్యార్థులు తమ పాలిటెక్నిక్ వెబ్‌సైట్ www.polytechnic.aec.edu.in కి లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వవచ్చని తెలియజేశారు. ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్‌టివిఎస్ కుమార్ మాట్లాడుతూ మే నెల 10న జరిగే పాలీసెట్ ప్రవేశ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగ దరఖాస్తు చేసుకోవాలని ఇందుకోసం పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, రాజమండ్రీ, గొల్లల మామిడాడలలో గల ఆదిత్య విద్యా సంస్థలలో పోలీసెట్ ఆన్లైన్ అప్లికేషన్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వివరాలకుః 8498053404, 9505518249, 9505518255 నెంబర్లకు సంప్రదిం చాలని తెలియజేశారు. సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల డీన్ ఎ వి మాధవరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సిహెచ్ ఇందిరాదేవి కోరారు. శనివారం మండలంలోని మంజేరు చేదువాడ గ్రామాలలో గ్రామసభలు, గృహ నిర్మాణంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలి దీనికి లబ్ధిదారులకు కావలసిన సౌకర్యాలను అధికారులు కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు గుంటూరు అప్పారావు, గంజా దేవి సూరిబాబు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామికి రూ.3.80 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకు న్నారని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ3,20,770,అన్నదాన విరాళాల ద్వారా రూ 49,770,కేశఖండన ద్వారా రూ 9,500 ఆదాయం సంకురిందన్నారు. యాత్రికులక అన్నదానం నిర్వహించామన్నారు. పెద్దాపురంలోని లక్కీ షాపింగ్ మాల్స్ ఆధ్వరంలో చలివేంద్రం ఏర్పాటుచేసి యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారన్నారు. ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కృష్ణ, స్వచ్ఛంద సేవకులు సహకారాలు అందించారు అన్నారు.

కొబ్బరి చెట్లను పేదలకు పంచాలని డిమాండ్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భూస్వాములకు చెందిన ఉన్న కొబ్బరి చెట్లను పేదలకు పంచాలని సామాజిక కార్యకర్త బీర సత్యనారాయణ డిమాండ్‌చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎదుర్లంక రేవు మొదలు కొని సఖినేటిపల్లి రేవు వరకు రోడ్ల ఇరువైపులా పంచాయతీ, ఆర్అండ్‌బి రోడ్లు, కాలువగట్లు, చెరువుగట్లు, పోరంబోకు భూముల్లో కొబ్బరి చెట్లు భూస్వాములు చేతుల్లో ఉన్నాయని వాటిని పేదవ్యవసాయ కూలీలకు పంచాలన్నారు. 99సంవత్సరాలు లీజు పేరుతో అనేకు ఏళ్లుగా కొబ్బరి చెట్లను కొన్ని భూస్వాముల కుటుంబాలు ఫలసాయాన్ని తీసుకుంటున్నారని అన్నారు. భూమిలేని నిరు పేదల వ్యవసాయ కూలీ కుటుంబాలకు వీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా భూస్వామ్య కుటుంబాలు చెల్లించడంలేదన్నారు. తక్షణమే కొబ్బరి చెట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని లేనిపక్షంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు మద్దతుతో ఆందోళన చేపడతామన్నారు.

లో ఓల్టేజి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - గండేపల్లి

ఉప్పలపాడు గ్రామంలో బిసి, ఎస్సి పేటలో చాలాకాలంగా విద్యుత్ సమస్య ఉందని కాలనీవాసులు సర్పంచ్ అడబాల రామాంజనేయులకు తెలిపారు. విద్యుత్ లో ఓల్టేజి సమస్య గురించి స్థానిక ఎంఎల్ఏ జ్యోతుల చంటి బాబుకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు తెలియజేశారు. విద్యుత్ అధికారులు 40 కెవి 3 ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందజేశారు. శనివారం విద్యుత్ సిబ్బంది వైర్లు లాగి ట్రాన్స్ఫారం అమర్చారు. ఎంఎల్ఎ జ్యోతులు చంటిబాబుకు, సర్పంచ్ అడబాల రామాంజనేయులు కు, విద్యుత్ సిబ్బందికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు

రూ.2 కోట్ల 32 లక్షలతో జి.వేమవరం అభివృద్ధి



జి.వేమవరం గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ సూరిబాబు

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామాభివృద్ధి కోసం పంచాయతీ, ప్రభుత్వ నిధుల నుంచి రూ. రెండు కోట్ల 32 లక్షలతో జి.వేమవరం పంచాయతీలో ఈ ఏడాది పలు గ్రామాభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు తెలిపారు. పంచాయతీ వద్ద శనివారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రెండో విడత గృహ లబ్ధిదారుల పేర్లను సేకరిస్తుందని, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నుంచి ఒక్కో గృహానికి రూ.1,80,000, డ్వాక్రా రుణంగా రూ.30,000 అందుతుందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సుధారాణి, ఎంపిటిసి ఎర్రం నీడి అప్పారావు, ఫీల్డ్ అసిస్టెంట్ డి. సత్యనారాయణ, ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ సిబ్బంది వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలు వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగనన్న

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలోని పలు వార్డులలో ఆయా వార్డుల కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ,విజ్జపు రాజశేఖర్,కాపుగంటి సౌందర్య లక్ష్మి,త్సలికి సత్యభాస్కరరావు,కో ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ,వైసిపి నాయకులు ముమ్మన ప్రకాశం, వీరేశ్వరపు ఏసుబాబు,శ్రీను, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రంగాపురంలో గత రాత్రి అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన సత్తాల నక్షత్రం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ పేర్కొన్నారు. శనివారం సత్తాల నక్షత్రం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కొంత నగదును, అమలాపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు వంట సామగ్రి, రాష్ట్ర బిసి డైరెక్టర్ కరెళ్ల రమేశ్ బాబు దుస్తులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, సమనస ఎంపిటిసి ఉడుము రామకృష్ణ, వీఆర్వో గణపతి, అక్కిశెట్టి ప్రసాద్, ఉడుము బాలరాజు తదితరులు ఉన్నారు.

మామిడికుదురు పాశర్లపూడి బాడవలో శుక్రవారం అర్ధరాత్రి వేగి లక్ష్మీ నారాయణ మూడు అంతస్తుల కొబ్బరి గొడాన్ అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.30 లక్షల కొబ్బరి కాయలు, 15 టన్నుల కొబ్బరి ఈనెలు దగ్ధమైయ్యాయి. సుమారు రూ.60 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. జిల్లా జెడ్‌పి మాజీ చైర్మన్, నామన రాంబాబు, మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు,మద్దాల నాగబాబు తదితరులు శనివారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడుని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.